తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
05 అక్టోబర్ 2026

# తూప్రాన్‌లో రూ. 400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు భూమిపూజ: శ్వేత విప్లవానికి నాంది

- **తెలంగాణలో శ్వేత విప్లవం... తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది**
- **రూ.400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్..**
- **18 నెలల్లో నిర్మాణం పూర్తి.... రైతులకు అదనపు ఆదాయం**
- **మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు**
- **కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి**

**తూప్రాన్, అక్టోబర్ 4(జనంసాక్షి):**
సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి మరియు అభ్యున్నతి సాధ్యమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

మెదక్ జిల్లా తూప్రాన్‌లో రూ.400 కోట్ల పెట్టుబడి, 5 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న అమూల్ (సాబర్ డెయిరీ) అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

**ముఖ్యాంశాలు:**
18 నెలల్లో నిర్మాణం పూర్తి: ఈ ప్లాంట్‌ను 18 నెలల్లో పూర్తి చేసి పాలు, పెరుగు, మజ్జిగ, పన్నీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి వంటి ఉత్పత్తులను తయారు చేయనున్నారు. ఇది స్థానిక మహిళలకు, యువతకు ఉపాధి కల్పిస్తూ, పాడి రైతులకు అదనపు ఆదాయ వనరుగా నిలుస్తుంది.






సహకార వ్యవస్థతో దళారుల దోపిడీకి అడ్డుకట్ట: రైతులు విడివిడిగా కాకుండా సహకార సంఘాలుగా ఏర్పడితే దళారుల దోపిడీ, రాజకీయ పెత్తనం తగ్గుతాయని కిషన్‌రెడ్డి అన్నారు. గుజరాత్‌లోని సాబర్ డెయిరీ విజయాన్ని ఉదాహరిస్తూ, తెలంగాణలోనూ ఈ నమూనాను విస్తరించాలన్నారు.

2029 నాటికి 75 వేల కొత్త సంఘాలు: శ్వేత విప్లవం 2.0లో భాగంగా 2029 నాటికి దేశవ్యాప్తంగా 75 వేలు, తెలంగాణలో 1,525 కొత్త పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని తెలిపారు.

**మంత్రులు & ఎంపీ స్పందన:**
**మంత్రి వివేక్ వెంకటస్వామి:** ఈ ప్లాంట్ ద్వారా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి నాణ్యమైన పాలు అందించవచ్చని, చెన్నూరు ప్రాంతంలోనూ అమూల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు.

**మంత్రి శ్రీధర్ బాబు:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పాల డెయిరీ వెన్నుముక అని, పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

**ఎంపీ రఘునందన్ రావు:** మెదక్ జిల్లా రైతుల అభ్యున్నతి కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అమిత్ షా





మరియు అమూల్ ప్రతినిధులతో చర్చించి ఈ ప్లాంట్‌ను తూప్రాన్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాబర్ డెయిరీ ప్రతినిధులు శ్యామ్ లాల్ జి పటేల్, రుతురాజ్ పటేల్, కోఆపరేటివ్ కమిషనర్ రాహుల్ రాజ్, మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పాల ఉత్పత్తిలో విశేష కృషి చేసిన ఐదుగురు మహిళా రైతులకు సన్మానం చేశారు.

# సిద్దిపేట జిల్లా ఖ్యాతి ఎల్లలు దాటేలా పదేళ్ల పండుగ

- **పదేండ్ల సిద్దిపేట జిల్లా ఉత్సవాలను పండుగలా చేద్దాం**
- **దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చిన క్షణాలను నెమరువేసుకుందాం**
- **జిల్లా సంస్కృతి, సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా వేడుకగ నిర్వహిద్దాం**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి) :**
సిద్దిపేట జిల్లా పదేళ్ల పండుగ సందర్బంగా సిద్దిపేట జిల్లా ఖ్యాతి కీర్తి ఎల్లలు దాటేల ఘనంగా వేడుకగా నిర్వహించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కవులు, కళాకారులు, జర్నలిస్టులు, వైద్యులు, లాయర్లు, ప్రజాసంఘాలు, వ్యాపారులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు తదితర సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు స్వీకరించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ అసోసియేషన్ లు, అడ్వకెట్స్, డాక్టర్స్, సిద్దిపేట ప్రముఖ లతో పదేళ్ల పండుగ పై సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ..సిద్దిపేట జిల్లా 1983 నుండి నినాదం గానే మిగిలిందని కానీ.. నాడు సిద్దిపేట జిల్లా కావాలని అర్జీ పెట్టిన నాయకుడు కెసిఆర్ తెలంగాణ వచ్చాక తొలి ముఖ్యమంత్రి గా తానే ఆరంభం చేసారని, 2016 అక్టోబర్ 11 న సిద్దిపేట జిల్లాను ప్రారంబించి చరిత్ర లో సువర్ణద్యయాన్ని లిఖించారన్నారు. సిద్దిపేట జిల్లా, గోదావరి జలాలు, రైలు రాక జిల్లా కేంద్రం ప్రజల ముంగిట్లో కి వచ్చింది, నినాదాలను నిజాలు గా చేసిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు. సిద్దిపేట జిల్లా రాకముందు ఎన్నో ప్రయాసలు పడ్డామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, జర్నలిస్ట్ లు వాణిజ్య వ్యాపార ఇలా అన్నీ వర్గాల వారు ఇబ్బంది పడ్డారని, అలాంటి సిద్దిపేటను జిల్లా చేసుకోని అద్భుతమైన ప్రగతి సాధించుకున్నామని చెప్పారు. అలాంటి సిద్దిపేట జిల్లా ఈ అక్టోబర్ 11 2026 కి పదేళ్లు అవుతున్న సందర్భంగా సిద్దిపేట ఖ్యాతి ని ఎల్లలు దాటేల నిర్వహించుకుందామని చెప్పారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాల ను అడిగి తెల్సు కున్నారు.సిద్దిపేట నాడు ఎలా ఉందో.. ఇప్పుడు ఇలా ఉందో





భావి తరాలకు అందించాలని భాద్యత మన అందరి పై ఉందని చెప్పారు.. సిద్దిపేట జిల్లా ఎన్నో ఏళ్ల కల ఆ కలను నిజం చేసుకోవడం ఒక వైపు.. పదేళ్ల లో ఎన్నో దేశానికే ఆదర్శ అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని చెప్పారు. సిద్దిపేట చరిత్ర, సంస్కృతి, అభివృద్ధి ఇలా అన్ని విషయాల పై పుస్తకాన్ని సావనీరు ను రూపొందించాలని చెప్పారు. నాటి సిద్దిపేట నేటి సిద్దిపేట పై అద్భుతమైన డాక్యుమెంటరీ రూపొందిచాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని వైభవంగా వేడుకగా ఒక పండగ చేద్దామని పిలుపునిచ్చారు. ఇవేగాకుండా జిల్లా ఏర్పాటుతో సాధించిన అభివృద్ధి, సిద్ధించిన సత్ఫలితాలపై జర్నలిస్టులు, కవులు, రచయితలు, డాక్టర్లు, అద్వకేట్లు, వ్యాపారుల ఆధ్వర్యంలో చర్చావేధికలు అద్వకేట్లు, వ్యాపారుల ఆధ్వర్యంలో చర్చావేధికలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండు భూపేష్, ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టులు, కవులు, రచయితలు, డాక్టర్లు, అద్వకేట్లు, వ్యాపార విశ్రాంత ఉద్యోగులు, ప్రయివేట్ స్కూల్స్‌అసోసియేషన్ లు వివిధ అసోసియేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ర్యాలమడుగు గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం

- సర్పంచ్ పై వెట్ పడేనా?
- వారం రోజులు గడుస్తున్న డీఎల్పీఓ ఎంక్వయిరీ ఏమయింది?

**మెదక్ మండలం, అక్టోబర్ 4 (జనంసాక్షి):** మెదక్ జిల్లా మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామ పంచాయతీలో 15, 16వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం కలకలం రేపుతోంది. సర్పంచ్ ఈగ రవి ప్రజా ధనాన్ని నిబంధనలకు విరుద్ధంగా పక్క దోవ పట్టించారని వార్డు సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం స్థానికంగా సంచలనం సృష్టించింది.

**ఫిర్యాదులో పేర్కొన్న ప్రధాన వివరాలు:**

**మొత్తం నిధులు:** 2025-26, 2026-27 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ. 14,20,680/- జీపీ ఖాతాలో జమ అయ్యాయి.

**నగదు ఉపసంహరణ:** 2026 ఫిబ్రవరి 5 నుండి సెప్టెంబర్ 7 మధ్య కాలంలో సర్పంచ్ రూ. 11,89,792/- లను డ్రా చేశారు.

**చెల్లింపుల వివరాలు:** ఇందులో రూ. 3,76,828/- లను పాత బకాయిల కింద (వెంకటాపురం శైలజకు రూ. 1.39 లక్షలు, గుజ్జరి బిక్షపతికి రూ. 91 వేలు, విద్యుత్ బకాయిలకు రూ. 32 వేలు, పారిశుధ్య కార్మికులకు రూ. 1.14 లక్షలు) చెల్లించినట్లు చూపారు.

**అక్రమాల ఆరోపణలు:** మిగతా రూ. 8,12,961/- లను ఈగ వినోద్, ఈగ భవాని, కొండి వెంకటేశం, కొండల్ రెడ్డి అనే వ్యక్తుల పేర్లపై డ్రా చేశారు. ఎలాంటి గ్రామసభ తీర్మానాలు, బిల్లులు, అధికారుల అనుమతులు లేకుండా పనులు, రిపేర్లు, డీజిల్ పేరుతో నిధులను స్వంతానికి వాడుకున్నారని వార్డు సభ్యులు (ఎర్రుపుల నాగరాజు, తలారి రవి, పాతూరి కృష్ణ, మంగళి అనూరాధ) ఆరోపించారు.

**బెదిరింపులు:** జనరల్ బాడీ సమావేశంలో లెక్కలు అడిగితే సర్పంచ్ సమాధానం చెప్పకుండా వార్డు సభ్యులను బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి సర్పంచ్ ఈగ రవిపై




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వార్డు సభ్యులు ఇచ్చిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయం సెప్టెంబర్ 28, 2026న స్వీకరించింది. ఈ వ్యవహారంపై ఎంక్వైరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్, డీఎల్పీఓ (DLPO)ను ఆదేశించారు. ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్నా డీఎల్పీఓ విచారణ నివేదిక ఏమైందనే దానిపై గ్రామంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్‌పై వేటు పడుతుందా లేదా అని ర్యాలమడుగు గ్రామస్తులు, మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### జహీరాబాద్ రూరల్
## "నూతన సీఐ"కు ఘనస్వాగతం



**న్యాల్‌కల్, అక్టోబర్ 04, (జనంసాక్షి):** ఈనెల 2న జహీరాబాద్ గ్రామీణ (హద్నూర్) వలయాధికారి నూతన (సీఐ)గా విధుల్లో చేరిన ఎం.నరసింహులు నకు మండల భాజపా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు గంగువార్ మల్లేష్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులతో కలిసి హద్దునూర్ సీఐ కార్యాలయంలో సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, అందుకు పార్టీ శ్రేణులు పూర్తిగా సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని పార్టీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు శరణయ్య స్వామి, భీమన్న, శ్రీకాంత్, నర్సింలు, వీరారెడ్డి, వీరన్న, రాజిరెడ్డి, కాశీనాథ్, ప్రశాంత్, విష్ణు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

### సమతా-సామాజిక
## సమరసత సమరయాత్రకు సర్వం సిద్ధం



**నారాయణఖేడ్, అక్టోబర్ 04 (జనంసాక్షి):** విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత అభియాన్ ఆధ్వర్యంలో "సమతా, సమానత్వ సమరసత" నినాదంతో చేపట్టిన సమర యాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సమాజంలో కుల భేదాలను తొలగించి, హిందువులందరిలో సోదరభావం, సామాజిక ఐక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

ఈ యాత్రలో భాగంగా నారాయణఖేడ్ మండలం బాణాపూర్ గ్రామంలో దళితుల ఆలయ ప్రవేశం, సహపంక్తి భోజనాలు నిర్వహించనున్నారు. అన్ని కులాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సాయంత్రం 5 గంటలకు ఈ ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు సాయిరాం విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ఉమా హారతి, నారాయణ ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. "ధర్మో రక్షతి రక్షితః" సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి బీజేపీ నాయకుల పరామర్శ



**బెజ్జంకి,అక్టోబర్ 4 (జనంసాక్షి):** మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన నాంపెల్లి పద్మ (43) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బోయినిపల్లి అనిల్ రావు,బోయినిపల్లి వరుణ్ రావు, తోటపల్లి గ్రామ ఉప సర్పంచ్ నాంపెల్లి శంకర్,సందరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

### తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం
## అధ్యక్షులుగా పల్లెర్ల బాలేష్ గుప్తా
### మండల అధ్యక్షులుగా శ్రీనివాస్



**తూప్రాన్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** ఆర్యవైశ్య సంఘం తూప్రాన్ పట్టణ శాఖ అధ్యక్షునిగా పల్లెర్ల బాలేష్ గుప్తా ప్రధాన కార్యదర్శిగా ఉప్పల అశోక్ గుప్తా కోశాధికారిగా కొడిప్యాక నాగరాజు గుప్తా మహిళా సంఘం అధ్యక్షురాలుగా గబ్బుల సంతోష సిద్ధిరాములు గుప్తా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా దేవత శ్రవణ్ కుమార్ గుప్తా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా కొవ్వూరు శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఎన్నికలను వైశ్య సంఘ భవనంలో రాష్ట్ర ఐ వి ఎఫ్ కోశాధికారి కోడి ప్యాక నారాయణ గుప్తా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా జిల్లా ఐ వి ఎఫ్ అధ్యక్షులు ఉప్పల నరసింహులు గుప్తా అధ్యక్షతన ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి ఈ కార్యక్రమం కి ఆర్యవైశ్య సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## శేషారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అల్లాదుర్గం అక్టోబర్4 (జనంసాక్షి):** మరోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కొప్పుల శేషారెడ్డిని ఆయన నివాసం వద్ద పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు . 2014 నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గా కొనసాగుతున్న ఆయనను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరోసారి నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి దామోదర రాజ నర్సింహకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలరాజ్ , అప్పాజీపల్లి నాయకులు శ్రీనివాస్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ తదితరులున్నారు.

## ఆకునూరులో రూ.79 లక్షల నిధులు ఏమయ్యాయి?

- కార్యదర్శిపై బీఆర్ఎస్ నేతల ఆరోపణలు


Name of The Grampanchayat : Akunoor

**చేర్యాల, అక్టోబర్ 04 (జనంసాక్షి):** ఆకునూరు గ్రామపంచాయతీకి వచ్చిన రూ.79 లక్షల నిధులు ఏమయ్యాయని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. గత 8 నెలలుగా గ్రామంలో ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన రెవెన్యూ రిపోర్టు (నవంబర్ 2025 - జూలై 2, 2026) ప్రకారమే పంచాయతీకి భారీగా నిధులు వచ్చాయి. వచ్చిన నిధుల వివరాల సాధారణ నిధులు - రూ.6,79,050, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రూ.19,000, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.35,68,637, ఉపాధి హామీ నిధులు రూ.36,28,348, మొత్తం - రూ.78,95,035, దాదాపు రూ.79 లక్షలు ఖాతాలో జమ అయినా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్య పనులు ఎక్కడా కనిపించడం లేదని, నిధులు కాగితాలకే పరిమితమయ్యాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. బిల్లులు ఎవరి పేరిట డ్రా చేశారో, పనులు ఎక్కడ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని, జిల్లా కలెక్టర్, డీఎల్పీఓ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 4 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని మార్క్స్ నగర్‌లో సీపీఐ సంగారెడ్డి కమిటీ ఆధ్వర్యంలో వెల్నెస్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 200కు పైగా ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రెహ్మాన్ మాట్లాడుతూ... వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, ఆరోగ్య కార్డులు పంపిణీ చేయడం ద్వారా పేద ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంతోష్ గుప్తా, రజియా బి, బి. పాషా, వరలత, తిలక్‌తో పాటు వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్, సిబ్బంది రెహ్మత్, మౌనేష్, శ్రీలత, శ్రీజ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బీఆర్ఎస్వీ కమిటీలు: తప్పేట పర్శరాములు



**నంగునూరు, అక్టోబర్ 4 (జనంసాక్షి):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన నూతన బీఆర్ఎస్వీ (BRSV) కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ తప్పేట పర్శ రాములు తెలిపారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత పుస్తకాలు-దుస్తుల పంపిణీ, గురుకులాల్లో వసతులు, ఉద్యోగ నియామకాలపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు.

విద్యార్థుల హక్కుల కోసం గ్రామస్థాయి నుంచి పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, మండల ఉపాధ్యక్షులు అప్పాల శేఖర్ యాదవ్, ఏలేటి అనిల్ రెడ్డి, మన్నే బాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సాయం

**చేర్యాల, అక్టోబర్ 04 (జనంసాక్షి):** చేర్యాలలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కళ్యాడపు శ్రీనివాస్ కుటుంబాన్ని పద్మశాలి సంఘం నాయకులు ఆదివారం పరామర్శించారు. ఉపాధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య 50 కిలోల బియ్యం, నాగుల వెంకటేశం రూ.1,000 విలువైన నిత్యావసర సరుకులు, దూడం వెంకటేశం రూ.1,000 నగదును అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దూడం వెంకటేశం, నాగుల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు మహేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు





**న్యాల్‌కల్, అక్టోబర్ 04, (జనంసాక్షి):** మండలంలో విద్యుత్ సరఫరాకు తరచుగా అంతరాయం కలక్కుండా విద్యుత్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మండల విద్యుత్ అధికారి అర్జున్ రావు పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. మండలంలో గత కొన్ని రోజులు గాలో వోల్టేజీ సమస్య, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల చుట్టూ పేరుకుపోయిన ముళ్ళపొదలు, చెత్తా చెదారం. విద్యుత్ స్తంభాల తీగల మధ్యలో పేరుకుపోయిన చెట్ల కొమ్మలు, ముళ్ళ పొదలతో తరచుగా సరఫరాకు అంతరాయం కలిగేది. దృష్టి సారించిన విద్యుత్ అధికారుల సిబ్బంది గతకొన్ని రోజులుగా మండలంలోని న్యాల్‌కల్ - ముంగి, న్యాల్‌కల్ - డప్పూర్, చాల్కి, చీకూర్తీ - హుస్సేన్ నగర్, మెటల్ కుంట రోడ్డు, తదితర విద్యుత్ ఉప కేంద్రాల నుండి విద్యుత్ సరఫరా కొనసాగే ప్రదేశాల్లో అంతరాయం కలగకుండా దృష్టి సారించారు.

## డీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన కేదార్‌నాథ్ పాటిల్

**రాయికోడు, అక్టోబర్ 4, (జనంసాక్షి):** రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పట్లోళ్ల కేదార్ నాథ్ పాటిల్ ఆదివారం నారాయణఖేడ్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

రాయికోడ్ మండలంలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మాజీ మండల అధ్యక్షుడు బాలాజీ నరసింహులు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు మహంకాళి తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### 12వ వార్డు కాంగ్రెస్

## అధ్యక్షుడిగా శనిగారి భిక్షపతి ఏకగ్రీవ ఎన్నిక

**చేర్యాల, అక్టోబర్ 04 (జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని 12వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడిగా శనిగారి భిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన వార్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఉపాధ్యక్షులు:** గుడ్ల చంద్రం, మాచర్ల వెంకటేశం

**కార్యదర్శులు:** పిట్టల మహేష్, శనిగారి మల్లేశం

**సహాయ కార్యదర్శులు:** మద్దూరి శ్రీకాంత్, ఎండీ ఇమ్రాన్

వీరితో పాటు పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 12వ



వార్డు కౌన్సిలర్ షరీఫా బేగం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, సిదిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి, స్పోక్స్ పర్సన్ కాటం సంజీవయ్య, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్, నాగిళ్ల కనకలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

### వ్యవసాయానికి విద్యుత్ అందించడంలో

## కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: వేణు చక్రవర్తి



**నంగునూర్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి రైతులను మోసం చేస్తోందని, కనీసం 8 గంటలు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వరదోలు వేణు చక్రవర్తి విమర్శించారు. ఆదివారం నంగునూర్ మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో ఎలాంటి కొరత లేకుండా 18 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో లో-వోల్టేజ్ సమస్యలతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోతున్నా అధికారులు, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చామంతుల కనకరాజు, మాజీ వార్డు సభ్యులు రాజయ్య, చంద్రయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల అర్హతలకై యువతకు కలెక్టర్, ఎస్పీల చొరవ

- ఇంటర్ పాసైన యువతకు ఈ నెల10 నుండి ఉచిత శిక్షణ
- ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ
- యువతకు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్
- ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల అర్హతలకై సద్వినియోగం చేసుకోవాలన్న ఎస్సై సుజిత్




SCAN QR HERE




**న్యాల్‌కల్, అక్టోబర్ 04 (జనంసాక్షి):** పోలీస్ ఉద్యోగాల అర్హతలకై అవసరమగు ప్రత్యేక శిక్షణ, స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ లను ఉచితంగా ఇవ్వనున్నట్లు.. అర్హులైన యువతి, యువకులు ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని న్యాల్ కల్ మండలం, హద్నూర్ ఎస్సై సుజిత్ సూచించారు. యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ప్రత్యేక చొరవతో.. శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

**ఇంటర్ పాసై,18 సంవత్సరాల పైబడిన యువతకు ఉచిత శిక్షణ...**

కనీసం ఇంటర్ ఉత్తీర్ణత సాధించి, 18 సంవత్సరాలు పైబడిన యువతి, యువకులకు మాత్రమే ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ పాటికే దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని, ఈనెల 7లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన యువతి, యువకులకు (న్యాల్ కల్ మండలం) నకు చెందిన యువతకు జహీరాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నిష్ణాతులు (అనుభవజ్ఞులు)లతో కూడిన బోధన సిబ్బందితో శిక్షణ ఇవ్వనున్నారు. ఉచితంగా స్టడీ మెటీరియల్, ఫిజికల్ ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అర్హత కలిగిన యువత సమీప పోలీస్ స్టేషన్‌లో గాని, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన.."SCAN QR HERE" (ఆన్లైన్ లైన్) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఇట్టి సదవకాశాన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఏదైనా సందేహాన్ని నివృత్తి చేసుకోవాలంటే స్థానిక హద్నూర్ ఎస్సైను సంప్రదించాలని కోరారు.

## సంస్థాన్ లో సందడిగా క్రీడా పోటీ



**పాపన్నపేట, అక్టోబర్ 4 (జనంసాక్షి):** పాపన్నపేట జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారం సందడిగా ముగిసాయి. ఈ పోటీల్లో పాపన్నపేటకు చెందిన ఏడు జట్లు పాల్గొనగా సహారా యూత్ విజేతగా నిలిచింది.

హనుమాన్ యూత్ రెండవ స్థానానికి పరిమితమైంది. విజేత లకు విజయదశమి ఉత్సవాల ముగింపు సందర్భంగా దుర్గామాత నిమజ్జనం రోజున శ్రీ సాయి ట్రేడర్స్ తరఫున ధాత్రిక సురేష్ బహుమతులు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు.

### ఘనంగా బీజేపీ నేత

## రతంగ్ జన్మదిన వేడుకలు



**నారాయణపేట అక్టోబర్ 4(జనంసాక్షి):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త కాపు రతంగ్ పాండురెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, అభిమానులు ఆదివారం నారాయణపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి రత్నమాల, కుమారుడు డాక్టర్ కే. రాజేష్ రెడ్డి, బీజేపీ నేతలతో కలిసి స్థానిక మట్టి వినాయకుడి మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. రతంగ్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పార్టీ నాయకులు లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల తదితరులు ఆకాంక్షించారు.

### ఇండియన్ రెడ్ క్రాస్

## సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్ అక్టోబర్ 4 (జనంసాక్షి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మెదక్ ఆర్డీఓ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం సందడిగా మారింది.

మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది అనంతరం ఆర్డీఓ రమాదేవి ఫలితాలు వెల్లడించారు గెలుపొందిన వారికి దూవ పత్రాలు అందజేశారు మెదక్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలు గెలుపొందిన నూతన మెదక్ జిల్లా కార్యవర్గం చైర్మన్ గా డాక్టర్ తిరుమలేష్ వైస్ చైర్మన్ వేణు గౌడ్ కోశాధికారిగా వినోద్ కుమార్ స్టేజ్ మేనేజింగ్ డైరెక్టర్ మెంబర్గా గోడ రాజేందర్ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ నంబర్స్‌గా శివకుమార్ అరవింద్ గౌడ్ దేవేందర్ గౌడ్ బిడే ప్రవీణ్ కుమార్ జానకిరామ్ విజయభాస్కర్ దోమకొండ మహేష్ ఇప్ప సాయికుమార్ లక్ష్మణ్ యాదవ్ తుంగ ప్రేమ్ కుమార్ గా ఎన్నికయ్యారు

### ఎమ్మెల్సీ ఓటు

## నమోదు అవగాహన కార్యక్రమం



**ధన్వాడ, అక్టోబర్ 4 (జనంసాక్షి):** ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ వీధిలో ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్రోల్‌మెంట్ ఫామ్‌ను ఎలా పూర్తి చేయాలి, ఓటు నమోదు ప్రక్రియ ఎలా ఉంటుంది అనే అంశాలను వివరించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పంది రామచంద్రయ్య, ఓబీసీ మోర్చా నారాయణపేట జిల్లా అధ్యక్షులు మాకం సురేందర్, బీజేపీ ధన్వాడ మండల అధ్యక్షులు, బీజేవైఎం ధన్వాడ మండల అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

• **కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 04 (జనంసాక్షి):** సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులను సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఏళ్ల తరబడి సిద్దిపేటను తన రాజకీయ అడ్డాగా చెప్పుకున్న హరీష్ రావు ఇప్పుడు నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఎక్కడ ఉన్నారని పూజల హరికృష్ణ ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడిగా నియోజకవర్గంలో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత హరీష్ రావుపై ఉందన్నారు.

“నియోజకవర్గాన్ని విడిచిపెట్టి ఏం చేస్తున్నారు హరీష్ రావు? ప్రజల సమస్యలు మీకు కనిపించడం లేదా? గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కోసం ప్రజలు ఎదురుచూస్తుంటే.. మీరు మాత్రం ప్రజలకు దూరంగా ఉండటం ఎందుకు?” అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వమే నిజమైన నాయకత్వమని, ప్రజల కష్టాల్లో వారికి అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పూజల హరికృష్ణ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుర్రం అంజిరెడ్డి, మైనారిటీ జిల్లా చైర్మన్ రషద్, వాహబ్, కొడారి మల్లారెడ్డి,



రిక్కల మహేందర్ రెడ్డి, టీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్, చోట అజ్మత్, అతిఫ్, రాఘవపూర్ సర్పంచ్ పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కంతుల వెంకటేష్, వార్డు సభ్యులు సురేష్, శంకర్ కుమార్, తిరుపతి, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకటి, మండల నాయకులు గ్యార రవి, రఘుపతి, బుగ్గ రాజు, నవీన్, సంయోద్దీన్, రామచంద్రం తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం

• **ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి**



**మహమ్మదాబాద్,అక్టోబర్ 04 (జనంసాక్షి):** ఆర్‌బీఓఎల్ (RBOL) సీఈవో బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం మహమ్మదాబాద్ మండలంలో పర్యటించి పలువురు నాయకులను కలిశారు. నూతనంగా ఎన్నికైన ఉమ్మడి గండీడ్ పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్‌రెడ్డిని, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డిని కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ... వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ రాజకీయ కార్యాచరణను విస్తృతం చేస్తానని శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

## సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణపై తప్పుడు అసత్య ఆరోపణలు అవస్తవం

• **కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి**




**సిద్దిపేట, అక్టోబర్ 04 (జనంసాక్షి):** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఖలీముద్దీన్‌లు హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా చక్రధర్ గౌడ్ హరికృష్ణపై చేసిన ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. సిద్దిపేట ఎమ్మెల్యే అయిన హరీష్ రావుకు పూజల హరికృష్ణ కోవర్టు అనడంతో పాటు కోకాపేటలో హరికృష్ణకు 400 గజాల స్థలం ఇచ్చాడని చక్రధర్ గౌడ్ ఆరోపించారని, ఇది నిజమని నిరూపించకపోతే రాజకీయాల నుంచి చక్రధర్ గౌడ్ తప్పుకుంటాడా అని ప్రశ్నించారు. ఒకవేళ హరికృష్ణకు కోకాపేటలో 400 గజాల స్థలమే ఉంటే దానిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికైనా చక్రధర్ తన వక్ర బుద్ధి మార్చుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## రెడ్డి సామాజిక వర్గ ఐక్యతకు పిలుపు

• **ఈ నెల 25న గద్వాలలో రెడ్డి సేవా సమితి సమావేశం**



**గద్వాల, అక్టోబర్ 4 (జనంసాక్షి):** ఈ నెల 25వ తేదీన గద్వాల పట్టణంలోని రెడ్డి సేవా సమితి కార్యాలయంలో జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి తెలిపారు. 2023 నాటి కమిటీ కాలపరిమితి ముగియడంతో, ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోనున్నట్లు స్పష్టం చేశారు. రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని తీన్మార్ మల్లన్న చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను సంఘం ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. పేదల అభ్యున్నతి కోసం శ్రమించే వర్గాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

ఈ మహాసభ ద్వారా జిల్లాలోని రెడ్డి సామాజిక వర్గాన్ని ఒకే తాటిపైకి తెచ్చి హక్కుల సాధనకు కార్యాచరణ రూపొందించనున్నారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా, ఉపాధి రంగాల్లో అండగా నిలవడానికి ప్రత్యేక ప్రణాళికలు చేపడతామని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న రెడ్డి సేవా సమితి ప్రతినిధులు, యువకులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## చెరువులో పడి వ్యక్తి అనుమానాస్పద మృతి



**తెలకపల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి):** తెలకపల్లి మండలం కమ్మరెడ్డిపల్లికి చెందిన మొగిలి పర్వతాలు (48) అక్టోబర్ 3న రాకొండ చింతకుంట చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లేక్రమంలో నీటిలో మునిగి మృతి చెందాడు. ఆయనతో వెళ్లిన వ్యక్తులు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే, తండ్రి మృతిపై అనుమానాలు ఉన్నాయని పెద్ద కుమారుడు మొగిలి యాదయ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు విస్తరణకు అభ్యంతరం లేదు.. బాధితులకు ముందే న్యాయం చేయాలి

• **బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్**

**మద్దూరు, అక్టోబర్ 4 (జనంసాక్షి):** పాత బస్టాండ్ నుంచి చింతల్‌దిన్నె వైపు చేపడుతున్న రహదారి విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఇళ్లు కోల్పోతున్న బాధితులకు న్యాయం చేసిన తర్వాతే పనులు చేపట్టాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మద్దూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇళ్లు పూర్తిగా కోల్పోయే కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారంతో పాటు 200 గజాల ఇంటి స్థలం కేటాయించి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అభివృద్ధి పనుల వల్ల పేదలు ఇళ్లు కోల్పోతున్న నేపథ్యంలో వారికి ప్రత్యామ్నాయ వసతి, తగిన పరిహారం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయకుండా పనులు కొనసాగిస్తే పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వంచర్ల గోపాల్, కౌన్సిలర్లు మున్కంపల్లి నరసింహ, ఎండీ మౌలానా, కల్లపు దినేష్, లింగ్య నాయక్, నాయకులు అంజయ్య, శివకుమార్, బసిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మహేందర్, భీమ్‌షేన్, నిల్లి రాములు, గురుగౌడ్, డీజే అంజి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## అలంపూర్‌లో గణిత ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ శిక్షణ

**అలంపూర్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** అలంపూర్ నియోజకవర్గ గణిత ఉపాధ్యాయులకు ‘డిజిటల్ లెర్నింగ్’పై గోన్పాడు పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), డేటాసైన్స్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ఉపాధ్యాయులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.

డిజిటల్ బోధన ద్వారా విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని సెంటర్ ఇన్చార్జ్ శ్రీనివాస్ తెలిపారు. కేవలం ‘చాక్ అండ్ టాక్’ పద్ధతికే పరిమితం కాకుండా, డిజిటల్ టూల్స్ ద్వారా క్లిష్టమైన గణిత సమీకరణాలను దృశ్యరూపంలో సులభంగా వివరించవచ్చని వక్తలు పేర్కొన్నారు.

ఈ శిక్షణా శిబిరానికి నియోజకవర్గంలోని ప్రభుత్వ, పరిషత్ ఉన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముగింపు రోజైన సోమవారం నాడు ల్యాబ్‌లో ప్రాక్టికల్ సెషన్స్ నిర్వహించి, ఉపాధ్యాయులు స్వయంగా డిజిటల్ కంటెంట్, విద్యా సంబంధిత యాప్‌లను తయారుచేసేలా శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు ఆసుపత్రుల్లో ‘ఈహెచ్‌ఎస్’ సౌకర్యం కల్పించాలి

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి**

**గద్వాల, అక్టోబర్ 4 (జనంసాక్షి):** కర్నూలు ఆసుపత్రుల్లో ‘ ఈ హెచ్ ఎస్’ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి

సుదీర్ఘకాలంగా నడిగడ్డ జోగులాంబ గద్వాల ప్రాంత ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం, టీటీయూ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బీసీ రాజ్యాధికార పాదయాత్రలో భాగంగా గద్వాల జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆదివారం సంఘం ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేసింది.

ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు ప్రయాణించడం సాధ్యం కాదని, సకాలంలో వైద్యం అందక, సొంత డబ్బులు చెల్లించలేక ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రతినిధులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. పొరుగు రాష్ట్రంలో ఉన్నప్పటికీ భౌగోళిక సామీప్యతను



బట్టి కర్నూలు ఆసుపత్రులను తెలంగాణ ఈ హెచ్ ఎస్ పరిధిలోకి తీసుకువచ్చేలా అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదర్చాలని డిమాండ్ చేశారు. నడిగడ్డ ఉద్యోగుల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ సున్నితమైన సమస్యను శాసనమండలి (కౌన్సిల్) వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన న్యాయం జరిగేలా చూడాలని వారు ఎమ్మెల్సీని గట్టిగా అభ్యర్థించారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఎన్‌టీఎస్‌ఎఫ్, టీటీయూ సంఘాల ముఖ్య నాయకులు, స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేళతాళాలు.. నృత్యాలు.. గజమాలతో ఘన స్వాగతం

- **నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మైనారిటీ యువత సందడి**

**వనపర్తి రూరల్, అక్టోబర్ 04 (జనంసాక్షి):**
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ మైనారిటీ యువ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ గజమాలతో మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, నృత్యాల మధ్య ఉత్సాహంగా ఊరేగింపుగా బయలుదేరి నిరంజన్ రెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. మార్గమధ్యంలో బాణాసంచా పేలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. నిరంజన్ రెడ్డి తన జన్మదిన వేడుకలను సాదాసీదాగా నిర్వహించాలని, హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉండాలని ముందుగానే పిలుపునిచ్చినప్పటికీ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు. మైనారిటీ యువత ఉత్సాహంగా నిర్వహించిన ఈ వేడుకలు పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరంజన్ రెడ్డిపై మైనారిటీ వర్గాలు, యువతకు ఉన్న అభిమానానికి ఈ వేడుకలు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు జోహెబ్ హుస్సేన్‌తో పాటు అస్లామ్, జావేద్, యూసఫ్, ఇమ్రాన్, అలీం, జబ్బార్, మహమూద్, నజీర్, అబ్బాస్, వజీద్, సోహెల్, సమీర్, సయ్యద్, ఖాజా, అహ్మద్ పాల్గొన్నారు.



# చారిత్రాత్మక ఎంబీ మెడికల్ సెంటర్‌ను కాపాడాలి

- **ప్రజాప్రతినిధులు స్పందించాలి: పి.డి. జయానందం**

**వనపర్తి టౌన్ అక్టోబర్ 4 (జనంసాక్షి):**
జడ్చర్లలోని చారిత్రాత్మక క్రిస్టియన్ ఎంబీ మెడికల్ సెంటర్ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంబీ ఒలీవ చర్చ్, వనపర్తి పి.డి. జయానందం పిలుపునిచ్చారు. ఎంబీ మెడికల్ సెంటర్‌కు సంబంధించిన నిర్మాణాలను కూల్చివేస్తున్నా ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.ఎంబీ మెడికల్ సెంటర్‌తో అనుబంధం ఉన్నవారితో పాటు క్రైస్తవ సమాజం మొత్తం ఈ అంశంపై ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని జయానందం పేర్కొన్నారు. చారిత్రాత్మక సంస్థకు సంబంధించిన ఆస్తుల పరిరక్షణ విషయంలో ప్రజాప్రతినిధులు తమ వైఖరిని స్పష్టంచేయాలని కోరారు. క్రైస్తవుల ఓట్లు కోరే ప్రజాప్రతినిధులు ప్రస్తుతం క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా స్పందించి అండగా నిలవాలని ఆయన అన్నారు. ఎంబీ ఆస్తుల విషయంలో మౌనం వహిస్తే రాబోయే రోజుల్లో క్రైస్తవ సమాజం ప్రజాస్వామ్య పద్ధతుల్లో తగిన సమాధానం చెబుతుందని హెచ్చరించారు.



**త్వరలో భారీ బహిరంగ సభ...**
ఎంబీ మెడికల్ సెంటర్ అంశంపై వివిధ క్రైస్తవ సంఘాల పెద్దలు, వివిధ డినామినేషన్ల నాయకులతో చర్చించి వారి సలహాలు, సూచనలు తీసుకుంటామని జయానందం తెలిపారు. అనంతరం జడ్చర్ల ఎంబీ మెడికల్ సెంటర్ ప్రాంగణంలోనే భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సభ తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.ఎలాంటి భేదాభిప్రాయాలకు తావులేకుండా క్రైస్తవ సమాజం ఐక్యంగా ముందుకు రావాలని, డాక్టర్ అనురాధ మార్గరెట్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఎంబీకి సంబంధించిన ఆస్తుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పి.డి. జయానందం విజ్ఞప్తి చేశారు.

### మున్సిపల్ నీటి ట్యాంకర్ నిధుల

# దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి: బత్తిని మధు డిమాండ్

**వనపర్తి టౌన్, అక్టోబర్ 4 (జనంసాక్షి):**
వనపర్తి పట్టణంలో ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటుంటే, మున్సిపాలిటీకి చెందిన నీటి ట్యాంకర్‌ను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బలరాం కృష్ణ వ్యక్తిగత పనులకు వినియోగించడంపై అధికారులు సమగ్ర విచారణ జరపాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు డిమాండ్ చేశారు.

అధికారిక రికార్డుల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో 33 వార్డులు, 31 వాటర్ రిజర్వాయర్లు, వేలాది కనెక్షన్లు ఉన్నాయని, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన మున్సిపల్ సదుపాయాలను స్వంతానికి ఎలా ఇస్తారని మధు ప్రశ్నించారు.

అధికార పార్టీ నేత అనే కారణంతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా లేక నిబంధనల ప్రకారమే అనుమతి ఇచ్చారా అనేది స్పష్టం చేయాలన్నారు. ట్యాంకర్ వినియోగానికి సంబంధించిన అనుమతులు, రికార్డులు, అధికారుల ఆదేశాలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు.



విచారణలో ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకోకుండా పారదర్శకత వహించాలని డిమాండ్ చేశారు.

# MLC పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం ముమ్మరం

- **MLC ఎన్నికల ఇంచార్జీ డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

**మక్తల్, అక్టోబర్ 04 (జనంసాక్షి):**
మక్తల్ పట్టణ కేంద్రంలో MLC పట్టభద్రుల ఎన్నికల సన్నాహకంలో భాగంగా ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ మీజ ఎన్నికల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర నాయకులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఓటు నమోదు ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకునేలా నాయకులు గ్రామస్థాయిలో ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణపై మండల అధ్యక్షులు, నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. పట్టభద్రుల సమస్యలపై పోరాడే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ రూరల్ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు జయానంద్ రెడ్డి, జిల్లా నాయకులు కనకరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు నరసింహ రెడ్డి, బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి జావేద్ పాల్గొన్నారు



# నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో వెల్లువెత్తిన అభిమానం

- **రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలతో స్వచ్ఛంద సేవలు - 278 యూనిట్ల రక్తసేకరణ**

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 4 (జనంసాక్షి):**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.



జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పలుచోట్ల రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహించి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి తొలుత చింతల హనుమాన్ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేదపండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణ, మండల యువత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలను అభినందించారు.

నిరంజన్ రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ పట్టణ, మండల యువ నాయకులు సూర్యవంశం గిరి, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాములు తదితరుల సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 132 యూనిట్ల రక్తం సేకరించారు.

నాగవరం యువత ఆధ్వర్యంలో 60 యూనిట్లు, శ్రీరంగాపూర్ మండలం కంభాలపురంలో 21 యూనిట్లు, పెబ్బేరు సరోజినీ హాస్పిటల్‌లో 65 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. మొత్తంగా 278 యూనిట్ల రక్తం సేకరించారు.









# వనపర్తిలో ముగిసిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్

- క్రీడాకారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ పిలుపు

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 4 (జనంసాక్షి):** వనపర్తి జిల్లాలో క్రీడలను మరింత అభివృద్ధి చేసి, స్థానిక క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసి రాష్ట్ర స్థాయిలో రాణించేలా ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 'అభి స్పోర్ట్స్ అరేనా'లో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

**విద్యతో పాటు క్రీడలు సమానం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ రాష్ట్ర స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు.

**బాలికలకు ప్రత్యేక క్రీడా పోటీలు: కలెక్టర్ ఆదర్శ్ సురభి**

క్రీడల్లో గెలుపే కాకుండా క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు ముఖ్యమని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో జిల్లాలో మరిన్ని పోటీలు నిర్వహిస్తామని, ముఖ్యంగా బాలికలను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా బాలికల క్రీడా పోటీలు చేపడతామని వెల్లడించారు.

**విజేతల వివరాలు & బహుమతులు:**

టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు.

**అండర్-15 బాయ్స్ (16 జట్లు):** తొలి నాలుగు స్థానాల్లో వరుసగా రేవన్ రాజ్ (రూ. 10,000), కృపేష్ (రూ. 5,000), అశ్విన్ కుమార్ (రూ. 3,000), గౌతమ్ కుమార్ (రూ. 2,000) నిలిచారు. **మెన్స్ సింగిల్స్ (40 జట్లు):** తొలి మూడు స్థానాల్లో నిరభి కుమార్ (రూ. 20,000), ఇక్షిత్ (రూ. 10,000), నరసింహ నాయక్/సాయి తిలక్ రెడ్డి (రూ. 5,000) విజేతలుగా నిలిచారు. మెన్స్ డబుల్స్ (50 జట్లు): పరమేశ్వర్ రెడ్డి-సంతోష్ జంట ప్రథమ (రూ. 20,000), రామకృష్ణ-తిలక్ రెడ్డి ద్వితీయ (రూ. 10,000), నరసింహారావు-రాందాస్ తృతీయ స్థానం (రూ. 5,000) కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, కోచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.





# చెరువులో మునిగి వ్యక్తి మృతి



**రేవల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి):** చేపలు పట్టేందుకు వెళ్లి చెరువులో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన రేవల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల ప్రకారం శానాయిపల్లి గ్రామానికి చెందిన నల్ల బోతుల లింగస్వామి (45) తేది: 02.10. 2026 నాడు సాయంత్రం సుమారు 5 గంటలకు తాగిన మైకంలో వల తీసుకొని గ్రామంలోని కొత్త చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో మునిగిపోయాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అతని కోసం గాలింపు చేపట్టగా శనివారం సాయంత్రం మృతదేహం బయటపడింది. వెంటనే నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం మృతుని భార్య నీలమ్మ రేవల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రజిత తెలిపారు.

## అక్రమ ఇసుక

# రవాణా ట్రాక్టర్ పై కేసు నమోదు



**రేవల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి):** అక్రమ ఇసుక రవాణాపై రేవల్లి పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. రేవల్లి మండలంలోని పాత తాండా గ్రామ పంచాయతీకి చెందిన సంజీవ్ అనే వ్యక్తి ఆదివారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక లోడుతో పాత తాండా నుండి వెళ్తుండగా కేశంపేట్ గ్రామం వద్ద పెట్రోలింగ్ సిబ్బంది పట్టుకున్నారు. ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 32 టీ 6967 నెంబర్ గల ట్రాక్టర్ ను ఇసుక లోడుతో సహా స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎస్సై రజిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆటోల, బోలోరా వాహనాలపై అధికారుల నిఘా కరువు





**మల్దకల్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** మల్దకల్ మండలంలో కూలీలను తరలిస్తున్న కొన్ని ఆటోలు, బోలోరా వాహనాలపై భద్రతా నిబంధనల అమలుపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర మండలాల నుంచి వచ్చే కొన్ని ఆటోల్లో అనుమతించిన సామర్థ్యానికి మించి కూలీలను ఎక్కిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయని, కొన్ని సందర్భాల్లో క్యాబిన్ వరకు ప్రయాణికులను తీసుకెళ్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితులపై ఆర్టీవో, పోలీస్ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టిన వారు పని వారి చేసుకుంటూ పోతున్నారు.

వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తున్నట్లు తనిఖీల్లో తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కూలీల రవాణా సురక్షితంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 14 ఏళ్లలోపు చిన్నారులను పనులకు తీసుకెళ్తున్నారన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. వాస్తవాలుగా పరిగణించకుండా, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్కువ మొత్తంలో బొలెరో వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయి వాటిని అరికట్టడంలో అధికార యంత్రము ఘోరంగా విఫలమైందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ విషయంపై జిల్లా యంత్రాంగం, ఆర్టీవో, పోలీస్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి

# ఉప్పల వెంకటేష్ ఆర్థికసాయం



**కల్వకుర్తి, అక్టోబరు 4, (జనం సాక్షి):** కల్వకుర్తి మున్సిపాలిటీ తిలక్‌నగర్ (3వ వార్డు)కు చెందిన వారణాసి రామకృష్ణ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మిషన్ భగీరథ వైస్‌చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందించారు.

## పీఎం సూర్య ఘర్

# పథకంతో విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోండి



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 4(జనంసాక్షి):** పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా ప్రతీ ఇంట్లో సోలార్ ప్యానెళ్ళు అమర్చుకుని ఉచిత విద్యుత్‌ను పొందడమే కాకుండా విద్యుత్ ఖర్చులను ఆదా చేసుకోవచ్చని విద్యుత్ శాఖ ఎస్.ఈ. నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యుత్ అధికారులు వినియోగదారులు, పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలకు సోలార్ ప్యానెల్ పనితీరు, విద్యుత్ ఉత్పత్తి మరియు వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ భద్రతపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

ఈ పథకం కింద పొందే రాయితీలు, నియమావళి, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా లభించే రుణాలు, అలాగే వెండర్స్ ద్వారా నేరుగా అమర్చుకునే సౌకర్యాల గురించి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.టి రాజు నాయక్, ఆపరేషన్ డి.ఈ. శ్రీనివాస్, ఏ.ఈ.టి వెంకటకృష్ణ రెడ్డి, లైన్ ఇన్ స్పెక్టర్ యాషిన్ పాషా, ఆర్టీజన్ నర్సింహారావు, తాజుద్దీన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మధ్య సామాన్యుడిలా ఎమ్మెల్యే మేఘారెడ్డి

- సింప్లిసిటీకి వనపర్తి ప్రజల ప్రశంసలు









**వనపర్తి బ్యూరో అక్టోబర్ 4 (జనంసాక్షి):** ప్రజాప్రతినిధిగా ఉన్నప్పటికీ సామాన్యుడిలా ప్రజల మధ్య కలిసిమెలిసి తిరుగుతూ వారి కష్టసుఖాలను తెలుసుకోవడం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆదివారం వనపర్తి పట్టణంలోని 27వ వార్డులో బొట్టు రాజేష్ ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి కాలనీలో నడుచుకుంటూ వెళ్తూ స్థానిక ప్రజలను పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామాలయం ఆర్చ్ సమీపంలోని సాధారణ టీ స్టాల్‌లో స్థానికులతో కలిసి టీ తాగుతూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. తర్వాత బస్టాండ్ సమీపంలోని సాధారణ హెయిర్ కటింగ్ షాప్‌కు వెళ్లి అక్కడే కటింగ్ చేయించుకున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఎలాంటి దర్పం ప్రదర్శించకుండా సామాన్యుడిలా ప్రజలతో కలిసిపోయిన ఆయన తీరు స్థానికులను ఆకట్టుకుంది. ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు దూరంగా ఉండటం కాదని, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామి కావడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. పదవి ఎంత పెద్దదైనా ప్రజల మధ్య మనిషిగా ఉండటమే గొప్పతనమనే విధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యవహరించిన తీరు పట్టణ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది.

## నిరంజన్ రెడ్డికి దస్తావేజు లేఖరుల జన్మదిన శుభాకాంక్షలు



**వనపర్తి బ్యూరో, అక్టోబర్4 (జనంసాక్షి):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వనపర్తి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నిరంజన్‌రెడ్డి గతంలో మంత్రిగా ఉన్న సమయంలో దస్తావేజు లేఖరుల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొ న్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో దస్తావేజు లేఖరు లకు లైసెన్సులు మంజూరు చేయాలనే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించేలా నిరంజన్‌రెడ్డి కృషి చేశారని తెలిపారు.

దస్తావేజు లేఖరులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన గతంలో నిరంతరం చొరవ చూపారని గుర్తుచేశారు.

రాబోయే రోజుల్లో కూడా దస్తావేజు లేఖరుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంజన్‌రెడ్డి సహకరించాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో వనపర్తి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం సభ్యులు, దస్తావేజు లేఖరులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం..

- 64 మందికి శస్త్రచికిత్సల కోసం ఎంపిక
- గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యం
- సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్

**గోపాలపేట, అక్టోబర్ 4 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో గోపాలపేటలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గోపాలపేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన 300 మందికి పైగా ప్రజలకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించారు.

**64 మందికి శస్త్రచికిత్సల కోసం ఎంపిక...**

శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 64 మందిని తదుపరి శస్త్రచికిత్సల అవసరం ఉన్నవారిగా గుర్తించారు. వారికి అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు వైద్య బృందం తదుపరి ఏర్పాట్లు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, తగిన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి శిబిరాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...**

ఈ సందర్భంగా సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం సంతోషకరమని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఆరోగ్య కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి సహకరించిన శంకరా కంటి ఆసుపత్రి నిర్వాహకులకు, వైద్యులకు, సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల హాజరు...**

ఈ కార్యక్రమంలో బుద్ధారం సర్పంచ్ డాక్టర్ శేఖర్,



సాకలపల్లి సర్పంచ్ శేషిరెడ్డి, జింకల బిట్టు తాండకు చెందిన హనుమంతు నాయక్, తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాశీనాథ్, టీఆర్ఎస్ నాయకుడు గుండ్రాతి రాజేష్ గౌడ్, సాకలి బుచ్చన్న, సత్యనారాయణ, గోపాలపేట ఉపసర్పంచ్ కేశవులు, మాజీ ఉపసర్పంచ్ వై. శివ, వార్డు సభ్యులు బాలచంద్రయ్య, పెద్ద వెంకన్న, దాసరి రాజు, యాపచెట్టు భాగ్యమ్మ, వై. దేవన్న, కొంకలి రామస్వామి, ఓంకార్, మతిన్, జహంగీర్, శనగల వెంకటయ్య, కొండయ్య, గాజుల శ్రీనివాసులు, వెంకటస్వామి, మూర్తి, దశరథం, వడ్డే మాన్ రవి, బొగ్గుల శివ, డి. నాగరాజు, మహేష్, మహేందర్ తదితరులతో పాటు గోపాలపేట బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యం.. పరిగి నుంచి ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

- బీజేపీ నాయకుడు వెన్న ఈశ్వరప్ప



**మహమ్మదాబాద్,అక్టోబర్ 04 (జనంసాక్షి):** ప్రజా సేవే తన ప్రధాన లక్ష్యమని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వెన్నచేడ్‌కు చెందిన వెన్న ఈశ్వరప్ప ప్రకటించారు. ఆదివారం ఆయన జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

**భారీ బైక్ ర్యాలీ & వేడుకలు:**

గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో అంబేద్కర్, ఛత్రపతి శివాజీ విగ్రహాలకు ఈశ్వరప్ప పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నంచర్ల గేట్ ఎక్స్‌రోడ్డు నుంచి పల్లవి గార్డెన్స్ వరకు ఈ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమం



లో శ్రేణులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఈశ్వరప్ప వ్యాఖ్యలు:**

పేదలు, దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఈశ్వరప్ప తెలిపారు. బీజేపీ అన్ని వర్గాల సంక్షేమం కోరుకునే పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి విధానాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల బలంతో పరిగి నుంచి పోటీ చేసి గెలిస్తే నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేదలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.

**ప్రతిభావంతుడైన విద్యార్థికి చేయూత:**

ఈ వేడుకల సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన ఎంబీబీఎస్ (వీదీదీూ) సీటు సాధించిన ఓ పేద విద్యార్థికి ఈశ్వరప్ప పుస్తకాలను అందజేసి ఆర్థిక/విద్యా సాయం అందించారు. పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించడం తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిన్న బసవ ప్రభు, కేఎస్ రవికుమార్ (మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు), కరణం ప్రహ్లాద రావు, మహమ్మదాబాద్ మండల అధ్యక్షుడు మూస నరసింహులు, మాజీ ఎంపీపీ శాంతిరంగ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా నిడ్ జామ్ అథ్లెటిక్స్ ఎంపికలు



**నారాయణపేట అక్టోబర్ 4(జనంసాక్షి):** నారాయణపేట మినీ స్టేడియంలో ఆదివారం నిడ్ జామ్ అథ్లెటిక్స్ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలు మూలల నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్ 14 ట్రయాథ్లాన్ ఏ, బి , సి, అండర్ 16 లో 60 మీటర్లు,600 ల మీటర్లు, 80 మీటర్స్ హర్డిల్, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, జావెలిన్ త్రో , పెంటాత్లన్, పోటీలలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని సెక్రటరీ రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ అథ్లెటి క్స్ అబ్జర్వర్ శరత్ చంద్ర హాజరై క్రీడాకారుల ప్రతిభను పరిశీలించారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్, తపస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంపు బాల రాజ్ , భీష్మ రాజ్ ఫౌండే షన్ సభ్యులు తిప్పన్న పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొం దిన క్రీడాకారులు వచ్చే నవంబర్ 14, 15, 16 తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే అంతర్ జిల్లాల జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ రమణ తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన శిక్ష ణ, ప్రోత్సాహం అందించ డం ద్వారా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కోచ్ జగదీష్, బీరప్ప, మహేష్ , భరత్, వ్యాయామఉపాధ్యాయులు విద్యాసాగర్, యాద మ్మ ,సౌమ్య , లావణ్య, శశికళ, భాను ప్రకాష్, గణేష్, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

- రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి
- సర్పంచ్ పి.విజయ్ కుమార్ రెడ్డి
- కంబాలాపూర్‌లో 21 యూనిట్ల రక్తం సేకరణ

**శ్రీరంగాపూర్, అక్టోబర్ 4 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కంబాలాపూర్ గ్రామంలో సర్పంచ్ పి. విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. శిబిరంలో మొత్తం 21 మంది రక్తదానం చేయగా, 21 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఆపదలో ఉన్న వారికి మన రక్తం ప్రాణదానంగా నిలుస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని కొనసాగిస్తాం" అనిఎ తెలిపారు.

"మన రక్తంలో కొంత భాగం.. మరొకరి జీవితానికి కొత్త ఊపిరి – 



రక్తదానం మహాదానం." ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి, మరియు సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, రాధాకృష్ణ, పి సుదర్శన్ రెడ్డి, ఏ రాజా వర్ధన్ రెడ్డి, ఎస్ బక్కయ్య, ఎం తిరుపతయ్య తదితరులు యువకులు ,శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ విజయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖిల్లాలో ఘనంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖిల్లా ఘనపురం, 04, అక్టోబర్ (జనంసాక్షి):** మాజీ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు వనపర్తి నియోజకవర్గం నుంచి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య అన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, చిన్నవార్డు సభ్యుల మండల అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సురేందర్, షాపూర్, మన్యం గౌడ్, మాజీ జడ్పీటీసీ సామ్యా నాయక్, బుచ్చిబాబు గౌడ్, గొడుగు సత్యం, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.